# జీవచ్ఛవం

వింధ్యవాసిని

## వెంకటాద్రి.

నాది ఈ ఊరే. కాని, ఈ ఊళ్ళో ఎవ్వరికీ నా పేరు వెంకటాద్రి అని తెలీదు. . . . అవును. ఎలా తెలుస్తుంది? నా ఇంటికి రోజూ ఉదయం వచ్చే పాలవాడికి ఇచ్చే ఓ కుక్క పేరుగా ఉన్నా ననుకోండి. వాడి పేరు ఏమిటి, తెలుస్తుందా? నా ముఖాన్ని సరిగా చూడటానికికూడా అసహ్యించుకునే వాళ్ళకి నా పేరు తెలుసుకోవాలని ఏం అనిపిస్తుంది?

ముద్దుగా పెట్టుకున్న వెంకటాద్రి అనే పేరుకి విలువ లేకుండా చేశాను పాపిష్టి వాణ్ణి. నా జీవితం ఇలా అయినందుకు దేవుణ్ణి నిందించను. ఆయన చేసేదేముంది? మనిషికి ఉండవలసిన సర్వాన్నీ నా కిచ్చాడు. నేనే వచ్చిన సంపదాన్ని ఎగ్గి పాలు చేసుకున్నాను. చేతులారా చేసుకున్న పాపాన్ని చెప్పుకోవాలని ఉంటుంది. కానీ, వినే వాళ్ళెవరు?

ఉన్న ఊరిగా, ఇల్లు, కట్టుకున్న భార్య, కుందనపు బొమ్మ లాంటి కూతురూ —ఇవేవీ చాల్లేదు. నాటకాల పిచ్చి, నాటకంలో హీరోయిన్ వేసే దుర్గ మోహం నా కళ్ళకి పొరలు కమ్మాయి. ఉన్నదంత డబ్బు పుచ్చుకుని దాని వెంట బడి వెళ్ళిపోయాను. సింహం లాంటి నాన్న గారే అడ్డు పడకపోతే, ఆస్తి అన్నీ అమ్మి భార్యా బిడ్డల్ని బికారుల్ని చేసి వెళ్ళే వాణ్ణేమో! ఆటు తరవాత దుర్గ వెంట నే తిరగని చోటు లేదు. చెయ్యని పాపం లేదు. ఫలితంగా ఉన్న డబ్బూ, మోజూ తీరి అదీ నన్ను వదిలేసి, దిక్కుమాలిన రోగం నాకు మిగిలింది. మనుషుల్లో పుట్టి సర్వనాశనంగా బతికిన నాకు మళ్ళీ మనుషుల్లోకి దారి లేకుండా చేశాడు దేవుడు. మంచి శాస్తి అయింది నాకు.

ఈ రోగంతో, దిగులుతో ఎన్నాళ్ళో బతకనని తెలుసు. కాని, చచ్చేలోగా తీరవలసిన కోరిక ఒకటే మిగిలింది. నా భార్య చనిపోయిందనీ, కూతురు పెళ్ళయి నా ఊళ్ళోనే, నా ఇంట్లోనే కాపరం చేస్తోందని తెలిసింది. ప్రాణాలు పోయేలోగా బిడ్డ ముఖం ఒక్కసారి చూసుకుంటే అంతే చాలు. ఆ ఆశతో ఈ ఊరికి వచ్చాను.

పదిహేనేళ్ళ క్రితం వదిలి ఉన్న ఊరికి ఇదే మళ్ళీ రావటం. ఇదివరలోనే వెళ్ళి చూడాలని, నా వాళ్ళనందర్నీ చూడాలని అనిపించింది. కాని, ముఖం చెల్లలేదు. స్వర్గం లాంటి సంసారాన్ని కాలదన్ని పోయి వెళ్ళి, మళ్ళీ ఎలా రాను. లక్ష్మి లాంటి భార్య దగ్గరికి దరిద్రాన్ని వెంటేసుకుని ఎట్లా చేరను? ఇన్నాళ్ళకి చచ్చా ననుకుని నాలుగు సార్లు ఏడ్చి, మరిచి పోయే ఉంటారు అంతా. మళ్ళీ వెళ్ళి నేను ఒరగబెట్టే దేముంది వాళ్ళకి?

ఎలాగో ఇప్పటి కిలా వచ్చి పడ్డాను. అయితేనేం ఊరు గుర్తుపట్టలేనంతగా మారి పోయింది. పెద్ద పిక్క అయి పోయింది. అసలే చూపాడటి సరిగ్గా ఆనదు. నా ఇల్లెక్కడని ఎవరిని అడిగినా ఎవరైనా చెబుతారా? "హే, ముసలాడా, నీ కెందుకు అవన్నీ?" అని చీదరించు కోరా!

కుంటి నడకతో, ఊత కర్రతో రెండు రోజులకి నా ఇల్లు గుర్తు పట్టాను. అదే ఇల్లు. ఇంటి ముందు పెద్ద చింతచెట్టు. కళ్ళాపి జల్లి, ముగ్గు పెట్టి ఉన్న ముంగిట్లో గాలి వీచినప్పుడల్లా ఎంత పూల జల్లు పడుతుంది. సరిగ్గా ఊపిరి పీల్చుకుని చెట్టు కిందికి చేరాను. ఇంతలో తలుపు తెరుచుకుంది. ఆశగా ఆటు వెపు చూశాను. తెల్లటి బట్టలు వేసుకున్న ఒకతను బయటికి వచ్చాడు. ముఖాన్ని బాగా చూద్దామంటే కళ్ళు సరిగా ఆనదు. నాకు తెలిసి నా కూతురి భర్త అయి ఉంటాడను కుంటాను. అంతకంటే నాకు చెప్పే వాళ్ళు మాత్రం ఇక్కడెవరున్నారు?

అతను వీధిలోకి వెళుతూ నా వైపు తలతిప్పి రెండు మూడుసార్లు చూశాడు. 'ఇక్కడెందుకు ఇలా ఉంటావు? లేచి వెళ్ళిపో' అంటాడేమో అనుకున్నాను. కాని, ఏమీ అనకుండా తన దారిన తను వెళ్ళిపోయాడు. ఆ మనిషిని దగ్గరగా చూడలేకపోయినా—ఆ నడకా, తీరు చూస్తుంటం ఎక్కడో చూసినట్లనిపించింది. ఎక్కడో, ఏమిటో మాత్రం అర్థమవ లేదు.

అలాగే తలుపుల వైపు చూస్తూ ఎంతో సేపు అలాగే కూర్చుండి పోయాను. ఎంత సేపు కూచున్నా తలుపు మాత్రం మళ్ళీ తెరుచుకో లేదు. మధ్యాహ్నం అయితే భోజనానికి యజమాని ఇంటికి రావచ్చు. అప్పటికీ నే నిక్కడే ఉంటే తప్పకుండా అనుమానం వస్తుంది. అనవసరంగా గొడవ ఎందుకు, పోనీ వెళ్ళి పోదాము సత్రానికి. మళ్ళీ నా అదృష్టాన్ని పరీక్షించుకుందుకు రేపుండనే ఉన్నది కదా?

## రామలక్ష్మి:

ఆయన పనిలోకి వెళ్ళిపోయారు. ఆయన హైస్కూల్లో టీచరు. నిన్నటి దాకా సెలవలు. ఈ వేళే స్కూలు తెరిచారు. అందుకనే మరీ ఒంటరితనంగా అనిపిస్తోంది. ఇటూ, అటూ ఇరుగు పొరుగు వాళ్ళవి కాస్త పెద్ద సంసారాలు. ఎప్పుడూ పనిలోనే ఉంటారు. ఏం చేద్దామా అనుకుంటూ యథాలాపంగా కిటికీ లోంచి బయటికి చూశాను. ముంగిట్లో చింత చెట్టు కింద ఓ ముసలివాడు కూచుని ఉన్నాడు. మా ఇంటికి ప్రహరీ గోడ లేదు. అందుకని దారిన వెళ్ళే ముసలీ, ముతకా బిచ్చగాళ్ళు అలా కాసేపు ఆ చెట్టు కింద కూచోటం మామూలే.

చింతచెట్టు కిందున్న ముసలివాణ్ణి పరీక్షగా చూశాను. ఎందుకో కాని వాడి చూపులు మా ఇంటి తలుపుల వంకే ఉన్నట్లనిపించింది నాకు. దొంగాడేమో అనుకున్నాను. మళ్ళీ వెంటనే నా తెలివికి నవ్వుకున్నాను. కారణం ఆ మనిషి బాగా ముసలివాడు. పైగా కాస్త కుష్ఠు వచ్చినట్టుకూడా కనిపిస్తోంది. ఆ చేతులూ, ఆ వేళ్ళ వంకరలూ చూస్తే ఒళ్ళు జలదరించింది. మళ్ళీ అంతలో అయ్యో పాపం! అనిపించింది. పోనీ తలుపు తీస్తే బిచ్చం అడగాలని కూచున్నాడు కాబో లనుకున్నాను.

మధ్యాహ్నం దాకా పుస్తకం ఒకటి చదువుకుంటూ ఉండి పోయి, భోజనం టైముకి ఆయన వస్తున్నారేమోనని కిటికీలోంచి బయటికి చూశాను. ఆశ్చర్యం వేసింది—ముసలి వాడింకా చెట్టు కింద కూచునే ఉన్నాడు. నా కెందుకో అనుమానం వేసింది! తలుపు తెరిచి చూద్దామా అనుకుంటుండ గానే, అతి కష్టం మీద లేచి కుంటుతూ నడక సాగించాడా బిచ్చగాడు. 'పాపం! ఒంట్లో బాగులేదు కాబోలు! నడవలేక కూచుని ఉంటాడు' అనుకుని సరి పుచ్చుకున్నాను. తరవాత ఆయన రావటంతో మరి ఆ విషయాన్ని పూర్తిగా మరిచిపోయాను.

మరునాటి రోజుకి ఉదయమే చింత చెట్టు కింద బిచ్చగాడు తయారు. ముసలాడు పిలుస్తాడేమో తలుపు తీసి ఇంత బిచ్చం పడేసి పంపుదా మనుకున్నాను. ఎంత సేపయినా ఉలుకడు, పలుకడు. అలా తలుపు వైపే చూస్తూ కూర్చుంటాడు. పిలవంది, నా మట్టుకు నేనే వెళ్ళి ఎందుకు దానం చెయ్యాలి అని నేను గమనించనట్లే ఉండి పోయాను. మధ్యాహ్నం అవుతుండగా తన దారిన తను వెళ్ళిపోయాడు.

మూడో రోజుకి మళ్ళీ తయారు. వాడి వాలకం చూస్తే నాకు నచ్చలేదు. ఇంత అన్నమూ, కూరా పెట్టుకుని తలుపు తీశాను. దగ్గరికి వెళ్ళి వాడి ముందున్న సత్తు గిన్నెలో వేశాను. నేను వస్తున్నంత సేపూ నా వైపు చూస్తున్న వాడల్లా, నే దగ్గరికి వెళ్ళేటప్పటికి తల వాల్చుకుని నా పాదాలకేసి చూశాడు. వంకర్లు తిరిగిన ఆ వేళ్ళని చూడగానే కడుపులో దేవి నట్లయింది. ఒక్క క్షణంకూడా నిలవ కుండా లోపలికొచ్చి తలుపు వేసుకున్నాను. మామూలుగా మధ్యాహ్నం దాకా ఉండిపోయాడు అలాగే. నాలుగిళ్ళు అడుక్కోకుండా ఈ కూచోటం ఏమిటో నాకు అంతు పట్టలేదు. అర గంట పోయి మళ్ళీ తలుపు తెరిచి, "ఏం



# చిత్రకారులతో పరిచయాలు

## కె. ఎస్. రావు

శ్రీ కె. ఎస్. రావుగారు దక్షిణ కర్నాటక దేశంలో జన్మించారు. మైసూరులో కళా శిక్షణ పొందారు. బొంబాయి జె. జె. లో ప్రథమ శ్రేణిలో డిప్లమా సంపాదించారు. వీరి చిత్రాలు 1964 లో ఢిల్లీలో మొదటిసారిగా ప్రదర్శిత మయ్యాయి. ఆ తర్వాత మద్రాసు, బొంబాయి, హైదరాబాదు, మైసూరు మొదలగు నగరాలలో చాలా సార్లు ప్రదర్శింప బడినవి. బహుమతులు, సన్మానాలు పొందారు.

శ్రీ రావుగారు హేండలూమ్‌కి టెక్స్ టైల్ డిజైన్లు వేస్తారు. అయినా, వీరు ఆధునిక చిత్రకారులుగా కూడా ప్రసిద్ధి చెందారు. రంగుల్ని కలపడం లోను, హ్లైట్ ఎండ్ డార్క్ షేడ్స్ ఇవ్వడంలోను వీరు ప్రశంసనీయులు.

"నా సంవేదనను, రచనాత్మక కళాత్మక అనుభూతిని వ్యక్తీకరించడంలో నాది అంటూ ఒక పద్ధతిని ఏర్పరచు కొంటాను. అంతేగాని, మానవ పశు పక్ష్యాదుల ఆకృతులను వాటి ప్రాకృతిక పద్ధతిలో మాత్రం ఉంచను ... నేనేం ఫోటోగ్రాఫర్‌ని కాను — చూసిన వాటిని చూసినట్టుగా దించడానికి. నాకూ భావాలున్నాయి. నా హృదయమూ స్పందిస్తుంది. నాకూ స్వప్నాలు, కల్పనలూ ఉన్నాయి. వాటికీ తమ తమ కలగు ఉన్నాయి. ఆ రంగుల్నే, ఆ ఆకృతుల్నే నేను చిత్రిస్తూ ఉంటాను" అని వీరు తన చిత్రాల గురించి అప్పుడప్పుడు అంటూ ఉంటారు. వీరు 1936 లో జన్మించారు.

— కాళిప హోమరాజు

---

కావాలి? ఇంకా కూర్చున్నా వేం?" అన్నాను.

"కాసిన్ని మంచినీళ్ళు పోయమ్మా" అన్నాడు.

చెంబుతో నీళ్ళు తీసుకుని వెళ్ళాను. అతడి దగ్గిర అన్నం పెట్టిన గిన్నె తప్ప మరోటి లేదు. ఆ చేతులు, దోసిలి పట్టేందుకుకూడా పనికి రావు. ఇంక నీళ్ళెలా తాగుతాడో నా కర్థం కాలేదు. అయినా, వెళ్ళాను. "మెల్లిగా ఇలా పోయమ్మా" అని నోరు తెరిచి ముఖాన్ని పైకెత్తాడు. ఆ పరిస్థితి చూస్తే ఎందుకో నా కళ్ళలో నీళ్ళు తిరిగి పోయాయి. చెంబు ఎత్తి ధారగా నీళ్ళు పోశాను. గుటకలు వేస్తూ చెంబుడు నీళ్ళు తాగేశాడు. పయినున్న మాసిన తుండుతో మూతి తుడుచుకుని లేచి నిలుచున్నాడు. నేను చూస్తూండగానే ఊత కర్ర చప్పుడు చేస్తూ మెల్లిగా వెళ్ళిపోయాడు.

దారిన పోయే ఈ ముష్టివాణ్ణి చూసి, నా మనస్సెంత కింత కదిలి పోతూందా అని ఆశ్చర్యం వేసింది. ఈ మనిషి నెక్కడయినా చూశానా ఏం అనుకుని, ఆ ముఖాన్ని పదేపదే గుర్తు చేసుకున్నాను. చటుక్కున ఏవో జ్ఞాపకం వచ్చి, పరుగున ఇంట్లోకి వెళ్ళి, ఎక్కడో పాత పుస్తకాల్లో వెదికి ఓ ఫోటో బయటికి తీశాను. అందులో ఉన్న వ్యక్తికి ముప్ఫయ్యయి దేళ్ళుంటా యేమో? ఆయన మా నాన్నగారు. పరీక్షగా ఫోటోని చూసి కనిపిస్తూన్న పోలికలకి ఉలిక్కి పడ్డాను. మంచం మీద కూలబడి పోయాను.

ఇంటినీ, మమ్మల్నీ వదిలేసి నాన్న గారు వెళ్ళేసరికి నే నంత చిన్నపిల్లనేం కాదు. పన్నెండేళ్ళుంటా యేమో! అప్పట్లో జరిగిన విషయా లేవీ అంతగా అర్థమవక పోయినా, చాలా రోజులు ఆయన కోసం ఏడ్చాను. నాటకా ల్దాని వెంటబడి వెళ్ళాడని ఆయన్ని అస్తమానూ తిట్టి పోసే తాతయ్య మీద చెప్పలేనంత కోపం వచ్చేది. తరవాత రెండు మూడు సార్లు నాన్నగారున్న కంపెనీ వాళ్ళ డ్రామాలు దగ్గిర పల్లెల్లో వేసినప్పు డల్లా వెళ్ళాలనీ, నాన్నగారి నోసారి చూసి అయినా రావాలనీ ఉండేది కాదు నాకు. కాని, తాతయ్యకి జడిసి ఊరుకున్నాను. అయినా, ఎందుకో చాలా రోజులు నా కో ఆశ ఉండేది, నాన్నగారు తప్పక తిరిగి వస్తారని. తాతయ్యకి భయపడి రావటం లేదనీ, ఈ ముసిలాడు చస్తే బావుణ్ను. మా ఇంటికి మా నాన్న రావచ్చు అనీ అనుకోక పోలేదు. అనుకున్న ఆశ తాతయ్య పోయాకా తీరలేదు. అమ్మ పోయాకా తీరలేదు. రెండేళ్ళ పాటు నాకు తగిన వరుడి కోసం ఎన్నో ప్రయత్నాలు చేసిన మా అమ్మ ఆఖరికి మా వారిని దొరికించు కుంది. ఆయన కెవ్వరూ లేరు. మా ఆస్తి చూసుకుంటూ, తన ఇంట్లోనే ఉండిపోయే అల్లుడి కోసమే అమ్మ ప్రయత్నమంతా. జబ్బుతో మంచంలో ఉండే మా పెళ్ళి జరిపించింది. అటు పైన తన పనేమీ లేనట్లు, నన్ను ఆయన చేతిలో పెట్టి తనే ప్రపంచం విడిచే తప్పుకుంది.

మా నాన్న కోసం నాకబు చేయుంచ మని ఆయన కెప్పిసార్లో చెప్పాలను కున్నాను. కాని, అందరి దృష్టిలోను వేరన్నా డయిపోయిన ఆయన్ని గురించి వారి దగ్గర మాట్లాడ బంటేకూడా నాకు నోరు రాలేదు. పోనీ నా అదృష్టం బాగుంటే, ఒక్కసారి దేవు డాయన్ని నా దగ్గరికి రప్పించక పోతాడా అనుకునే దాన్ని. . . కానీ కానీ. . . భగవాన్. . . నాన్న నీ స్థితిలో చూడవలసి వస్తుందని మాత్రం కల్లోకూడా అనుకో లేదు. మళ్ళీ అనుమానం వేసింది. నేను కాని పొర పాటుపడ లేదు కదా అని. ఆ రోజంతా ఆలోచనలతోనే గడిపాను. ఒక్క నిమిషం మౌనంగా ఉన్నా పసికట్టే ఆయన, ఏమిటో అంతగా ఈ విషయాన్ని, పట్టించుకో లేదు.

మామూలుగా రోజు గడిచింది. మరు రోజు వచ్చింది. నాకు తెలియకుండానే అపరిచితు డయిన అతిథి కోసం ఎదురు చూడసాగాను. శ్రీవారు స్కూలుకి బయుల్దేరే సమయానికి అతను వచ్చాడు. ఈయ నటు వెళ్ళగానే ఆత్రంగా అన్నం తీసుకుని బయటికి వెళ్ళాను. కూర్చోవా లని సర్దుకుంటున్నా డింకా అతను. అంత త్వరగా భిక్షం తీసుకు వచ్చినందుకు వింతగా నా ముఖం కేసి చూశాడు. ఆ చూపుల్లో ఏదో మెరుపు నా చూపుని తప్పించుకో లేదు. మౌనంగా అన్నం వేశాను. ఇంకా నిలుచుని బాగా పరీక్షగా చూడాలని ఉంది. అయినా సంకోచం. అందుకని "నీళ్ళు కావాలా?" అని అడిగాను. మౌనంగా తల ఊగించాడు.

చెంబుతో మంచినీళ్ళు తీసుకు వెళ్ళాను. ఏమీ మాట్లాడకుండా నోరు తెరిచి ముఖం పైకెత్తాడు. నీళ్ళు పోస్తూ, దీక్షగా చూశాను. అయిపోగానే ఇంట్లోకి వచ్చేశాను. నాది అనుమానం కాదు. నిజమేనని నిర్ధారించు కున్నాను. అయితే మాత్రమేం లాభం? తెలుసుకుని నే చెయ్య గలిగిం దేముంది? తండ్రి అని తెలిశాక ఆ మనిషిని చూస్తే నా మనసు కరిగి పోతూంది కానీ, నిజానికి మొదటిసారి చూసినప్పుడు నాకు అసహ్యం వేసింది. అలాంటప్పుడీ విషయాన్ని వారికి మాత్రం ఎలా చెప్పను? ఏ సంబంధమూ లేని ఆయనకీ మనిషి మీద హఠాత్తుగా అసహ్యమే కానీ, అభిమానం రమ్మంటే మాత్రం ఎలా వస్తుంది? చేరదీయాలనే దగ్గిరుంచుకుని, బాగు చేయాలనీ ఎట్లా అనిపిస్తుంది? ఏదీ చెయ్యలేకపోవటం లేనప్పుడు నా భర్తకి విషయాన్ని చెప్పి ఏమి లాభం? నా మనసంతా అల్లకల్లోల మయి పోతూంది. ఒకసారి నా మీద నాకే కోపం వస్తే, మరో ముష్టివాడు అయిపోయిన మా నాన్న మీద కోపం వస్తుంది

ఎన్నేళ్ళ క్రితమో అన్ని ప్రేమలు, బంధాలు తెంపుకుని వెళ్ళిపోయిన వాడితో నా కేం పని? ఏ కూతురయినా అట్లాంటి తండ్రి వేం గౌరవిస్తుంది? అని ఎంత సరిపెట్టుకుందామనుకున్నా మనసు ఒప్పటం లేదు. ఛీ! నా దేం బతుకు? కన్న తండ్రి కళ్ళ ముందు ఇంత దీనావస్థ ఉన్నా, చేరదీసి దగ్గర ఉంచుకోలేక పోతున్నాను. లోకంలో కూతుళ్ళు, కొడుకు లంతా ఇలాగే చేస్తారా? నా అంతటి పిరికిది బతికున్నా, చచ్చినా ఒకటే! అని లోలోపలే కుమిలి పోయాను.

నాన్న రోజూ వస్తూనే ఉన్నాడు. అలా చెట్టు కింద కూచుంటాడు. ఒక్క సారి నేను కనిపిస్తే తన దారిని తాను వెళ్ళిపోతాడు. ఆయనకి కనిపించకుండా

ఉండలేను. కనిపించి బాధని దిగమింగుకో లేను. రాను రాను ఏ పనీ సవ్యంగా చెయ్యలేకపోతున్నాను. అయినా, ఆయనకి తెలీకుండా ఎంతో జాగ్రత్తగా ఉంటు న్నాను. ఆఖరికి జీవచ్ఛవంలా అయిపో యింది నా పని, అని నాలో నేనే ఎన్ని సార్లు వాపోయానో ఆ భగవంతుడికే తెలియాలి.

## నరసింహం:

నే నో దిక్కు లేని వాణ్ణి. తన్నితే బూర్లెగంపలో ... ట్టు ఈ ఊళ్ళో పడ్డాను. దిక్కు ... వాడిని దేవుడిలా ఆదరించా ... ధర్మాత్ముడు. ఆయనకి నా మీద అభిమానం, విశ్వాసమూ ఎలా కుదిరాయో నా కయితే తెలీదుగానీ, వారాలు చేసుకొని స్కాలర్‌షిప్పుల మీద చదువుని లాగుతున్న నాకు ఆయన అండగా ఉన్నారు. చిత్ర మేమిటంటే నా కా బాబుగారిని గురించిన వివరాలేవీ తెలీవు. ఎన్నోసార్లు నా దగ్గిరికి వచ్చి నప్పుడు అడగాలని ప్రయత్నించినా తప్పించేవారు. ఆయ నిచ్చిన అడ్రసుకి ఉత్తరాలు వ్రాసేవాణ్ణి కాలేజీలో చది వేప్పుడు. కాని, ఎలాంటి పరిస్థితుల్లోను ఆయన తనే రావటమే కానీ, నన్ను తన దగ్గిరికి రావద్దని శాసించారు. నా డిగ్రీ అయిపోయాక కాబోలు ఆయన దగ్గిరి నించి ఉత్తరాలు రావటం మానేశాయి. నేను రాస్తే జవాబులూ లేవు. అయిదారు నెలలపాటు అప్పుడో, అప్పుడో యాభై రూపాయలు ఎమ్. ఒ. మాత్రం వచ్చేది. అదీ ఒకోసారి ఒకో అడ్రస్ నించీ. అలాగే బి.ఇడి. ట్రెయినింగ్ ముగించాను. కేవలం ఆ అదృష్టం వల్లనే ఈ ఊరి స్కూల్లో మాస్టర్‌గా ఉద్యోగం వచ్చింది. ఈ ఊరికి వచ్చాక నా పేరు లెక్కల మాస్టారుగా స్థిరపడిపోయింది.

ఇక్కడికి వచ్చిన వేళావిశేషమేమోగానీ అనుకోకుండా ఓ సుమారైన ఆస్తికీ, చక్కని అమ్మాయికీ అధికారి నయి పోయాను. నా భార్య రామలక్ష్మి అంద మయిందే కాకుండా, చాలా మెత్తని మనస్సు కలది. ప్రాణం ఉన్న ప్రతీ జీవినీ ప్రేమించ గలదు. మా ఇంటికి వచ్చినంత మంది ముష్టివాళ్ళు ఊళ్ళో ఇంకెవరింటికీ రారేమో? వాళ్ళెంత అసహ్యంగా ఉన్నా ఓర్పుతో ఆదరించి పంపుతుంది. దాంతో కాస్సేపు మా ఇంటి ముందున్న చింతచెట్టు కింద కూచుని వెళ్ళటం చాలా మందికి అలవా టయింది.

ఈ మధ్య ఈ కుష్ఠువాడితో ఒక గొడవ అయిపోయింది. ఒక వారం రోజులుగా చూస్తున్నా వాణ్ణి. పొద్దుటనే స్కూల్‌కి వెళ్ళే సమయానికి రెడీ అవు తాడు చెట్టు కింద. ఏమీ అడుక్కో కుండా, మౌనంగా మా ఇంటి తలుపుల కేసి చూస్తూ కూచుంటాడు. అలా కూర్చున్న వాడు, మధ్యాహ్నం నేను వీధి మలుపులో వస్తుండగా లేచి వెళ్ళిపోతాడు. అంతసేపూ అలా ఒకే ఇంటి దగ్గిర కూచుంటే వాడికి వచ్చే లాభం ఏమిటో నాకు అర్థ మవలేదు.

ఆ వేళ శనివారం. మధ్యాహ్నంనుస్తూ సెలవు కదా అని మిత్రుణ్ణి ఒకణ్ణి భోజనానికి తీసుకు వచ్చాను. మేం వచ్చే సరికి చెట్టు కింద కుష్ఠువా డున్నాడు. మేం రావటం చూసినా, అతనే మీ పట్టించుకోలేదు. మౌనంగా తల వంచు కుని కూచున్నాడు.

బాగా ఎండగా ఉంది. అందుకని ఇంట్లోకి రాగానే, తలుపువేసి ఫాన్ వేశాను. మా మిత్రుడి నోరు ఊరుకో లేదు. "ఏమిటోయ్ మరీ పత్రంలా ఇక్కడే ఉండిపోతున్నా రీ ముష్టివాళ్ళు! ఇలాగే అలవాటయిపోతే, ఏ దొంగాడో అలా వేషం వేసుకుని వచ్చి మోసంచేస్తే మవ్వింట్లో లేనప్పు డేమిటి గాని?" అని, మీ ఆవిడికి బుద్ధిలేకపోతే, నీ కయినా లేక పోయిందా అనే అర్థంలా వచ్చేలా గట్టిగావేజన్నాడు. ఊరుకోలేకపోయాను.

